నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

ఆదివారం
28 సెప్టెంబర్2025




# 71 ఏళ్ల వసంతంలోకి "కోయిల్ సాగర్"









- ప్రాజెక్టు నిర్మాణంలో తీసిన ఫోటోలు ఇప్పటికీ పదిలం..
- లిఫ్ట్ గా మారిన కోయిల్ సాగర్ ప్రాజెక్ట్..
- ప్రతి ఏడాది రెండు కాలువల ద్వారా ఆయకట్టుకు నీటి సరఫరా..

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 27 :**మహబూబ్ నగర్ జిల్లాలోని భారీ నీటి పారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్ కు ఏడాదితో 71 ఏళ్లు నిండనున్నాయి. 1947 నుంచి 1954 వరకు ప్రాజెక్టు పనులు జరిగాయి. ఏ నదికి, ఉపనదికి ప్రాజెక్టును నిర్మించలేదు. రెండు గుట్టలకు అనుసంధానం చేస్తూ ప్రాజెక్టు ఆనకట్టను అప్పట్లో నిర్మించారు. దీంతో ప్రాజెక్టు వర్షాధారంపైనే ఆధారపడి ఉండేది. కానీ ఇప్పుడు కోయిల్ సాగర్ ప్రాజెక్టులో లిఫ్టుగా మార్చారు. జూరాల నుండి ప్రతి ఏడాది కోయిల్ సాగర్ కు కృష్ణా జలాలను తరలిస్తున్నారు. అప్పట్లో కేవలం రూ. 84 లక్షల వ్యయంతోనే ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. 1954లో అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కేఎం.ఖర్జూ ఈ ప్రాజెక్టును ప్రారంభించి మొట్టమొదటిసారిగా ఆయకట్టుకు నీటిని వదిలారు. ప్రాజెక్టు ముందుగా 26.5 అడుగులు ఎత్తు ఉండేది. దీనిని 1984లో 32.5 అడుగుల ఎత్తు పెంచి 13 షెట్టర్లను ఏర్పాటు చేశారు. కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ దేవరకద్ర, ధన్వాడ, చిన్నచింతకుంట మండలాలకు చెందిన దాదాపు 12 ఎకరాలకు సాగునీటిని అందించాలన్న ఉద్దేశంతోనే అప్పట్లో ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. ప్రస్తుతం ఇప్పుడు లిఫ్టుగా మారిన తర్వాత దాదాపు 50 వేల ఎకరాలకు సాగనీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా ఆయకట్టుకు ప్రాజెక్టు నుండి ప్రతి ఏడాది సాగునీటిని విడుదల చేస్తారు.అయితే ప్రాజెక్టు ఏర్పాటు చేసినప్పటి నుంచి ప్రాజెక్టును ప్రారంభించే వరకు అప్పట్లో అతి చాకచక్యంగా తీసిన బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు ఇప్పటికి పదిలంగా ఉన్నాయి. కోయిలకొండకు దగ్గరగా ప్రాజెక్టు ఉండడంతో ఈ ప్రాజెక్టుకు కోయిల్ సాగర్ అని నామకరణం చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టు ఉన్న ప్రదేశంలో ఒక గ్రామం ఉండేది. ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టేటప్పుడు ఆ గ్రామాన్ని ప్రాజెక్టు కు సమీపంలోకి తరలించారు. ఆ గ్రామానికి కోయిల్ సాగర్ అని నామకరణం చేశారు. ప్రాజెక్టు చుట్టూ పర్వతాలు, చల్లని గాలి ప్రాజెక్టు వద్దకు వచ్చే పర్యాటకలను మంత్రముగ్ధుల్ని చేస్తాయి. రెండు పర్వతాలకు అనుసంధానం చేస్తూ నిర్మించిన ప్రాజెక్టు ఆనకట్ట హైలెట్ అని చెప్పవచ్చు. ప్రాజెక్టు వద్ద చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు కూడా ఏర్పాటు చేశారు. గెస్ట్ హౌస్ కూడా ఉంది. ప్రాజెక్టు షెటర్లు తెరిచినప్పుడు ప్రాజెక్టు వద్ద వివిధ తిను బండారాల దుకాణాలు కూడా వెలుస్తాయి. ఇక్కడ చాపల రోస్ట్, ఫ్రై, జొన్న రొట్టెలు ప్రత్యేకం అని చెప్పవచ్చు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- కలెక్టర్ కార్యాలయం లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు లి
- ఉద్యమాల ఊపిరి... కొండా లక్ష్మణ్ బాపూజీ
- ఆయన ఆశయాల సాధనకోసం కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు )జగిత్యాల టౌన్ :** జగిత్యాల (సెప్టెంబర్ 27) :శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినస్వాతంత్ర్య సమరయోధుడు, హైదరాబాద్ సంస్థాన ప్రజలకోసం నిజాం ను ఎదిరించిన యోధుడు,తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన తెలంగాణ బాపూజీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆయన సేవలను స్మరిస్తూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారాలనుప్రతిభావంతులైన చేనేత కళాకారులను ప్రోత్సహించేదుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజా గౌడ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, ఏవో హకీమ్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి జగిత్యాల గారిచే జారీచేయునైనది.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన




- గత పాలకులు మండల భవనాల నిర్మాణ విషయంలో రాజకీయాలు చేశారు
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.



**నేటి సాక్షి,బుగ్గారం :** బుగ్గారం మండల కేంద్రంలో శనివారం నాడు నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా గడిలో ఏర్పాటు చేసిన దుర్గా మాతా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం,గ్రామ పంచాయతీ వద్ద గౌడ కుల సభ్యులకు కాటమయ్య సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు.గడి ప్రాంగణం లో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదనంతరం ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు బుగ్గారం మండలంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. బుగ్గారం ప్రజల కోరిక మేరకే మండల పరిషత్ కార్యాలయం, మండల రెవెన్యూ అధికారి కార్యాలయం మండల కేంద్రంలోని నిర్మించడం జరిగిందని అన్నారు.గత పాలకులు ఎంపీడీవో ఎమ్మార్వో భవనాల నిర్మాణం విషయం లో రాజకీయాలు చేసి నిర్లక్ష్యం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు స్పెషల్ ఆఫీసర్ అనిత, ఎమ్మార్వో, కాంట్రాక్టర్లు తదితర విభాగాల అధికారులు , అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షుడు వేముల సుభాష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నర్సాగౌడ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలి

పి ఆర్ టీ యు టీ ఎస్ జగిత్యాల శాఖ




**నేటి సాక్షి ( పూరెళ్ల బాపు ) జగిత్యాల టౌన్ :** జగిత్యాల (సెప్టెంబర్27): త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల విధుల నుంచి వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను విధుల నుండి మినహాయించాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులను అంగవైకల్యం కలిగి ఉన్నటువంటి ఉపాధ్యాయులను గర్భిణీ మహిళా ఉపాధ్యాయులను చంటి పిల్లలు ఉన్నటువంటి మహిళా ఉపాధ్యాయులను ఆరు నెలల్లో ఉద్యోగ విరమణ పొందుతున్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుండి మినాయింపు ఇవ్వవలసిందిగా జిల్లా అదనపు కలెక్టర్ గారిని వారు కోరారు.

# అమ్మవారిని దర్శించుకున్న సురభి



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శనివారం కోరుట్ల మండలం చిన్న మేట్ పల్లి గ్రామంలోని నవదుర్గా సేవా సమితి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొనీ అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్. వారితోపాటు బిజెపి,బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి శశక్త పరివార అభియాన్ కార్యక్రమం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** స్థానిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వస్థనారి ససక్త పరివార అభియాన్ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా బిజెపి కౌన్సిల్ సభ్యురాలు మల్లికా వైద్యాధికారిని మోనా సింగిల్ విండో అధ్యక్షుడు హరిలు ప్రసంగిస్తూ సమాజంలో మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటే కుటుంబం అదే స్థాయిలో ఉంటుందని ముఖ్యంగా మహిళలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు వారిలో రక్తహీనత మహిళలు ఎదుర్కొనే సమస్యల పట్ల అవగాహన కల్పించారు ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలన్నారు క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తించి చికిత్స చేయిస్తే నయం అవుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు అనంతరం పౌష్టికాహారం గురించి వివరించారు అనంతరం మహిళలకు పలు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల రామచంద్రయ్య కార్తీక్ బిజెపి మండలాధ్యక్షుడు మనోహర్ ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి ఏసీడీపీఓ సుజాత సూపర్వైజర్లు రాధా సులోచన ఏఎన్ఎమ్ లు ఆశ అంగన్వాడి కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు

## శాకాంబరీ దేవిగా బోయకొండ గంగమ్మ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజున అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరించారు ఉదయాన్నే ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాలు అనంతరం శాకాంబరి దేవి అలంకారము చేశారు వివిధ రకాల కూరగాయలు పండ్లతో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి సుగుణ చౌడేపల్లి మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి ప్రకాష్ పద్మావతి శ్రీనివాసులు సుమలత శబరిస్ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత మోహన్ బాబు పద్మజ తిరుపతి జ్యోతి అమ్మ పుంగనూరు మహేంద్ర రాధాదేవి లు శాఖాంబరి అలంకారానికి ఉభయ దారులుగా వ్యవహరించారు ఉపయోదారులను చండీ గణపతి హెూమాలలో భాగస్వాములు చేశారు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం వారికి అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు ఆలయ అధికార అర్చక సిబ్బంది సేవలందించారు

## బతుకమ్మ సంబరాలు

**జిన్నారం మున్సిపాలిటీ కార్యాలయంలలో**



**నేటి సాక్షి జిన్నారం:** జిన్నారం మున్సిపాలిటీ కార్యాలయంలలో బతుకమ్మ సంబరాలు కమిషనర్ తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## రాయించేరువు భారీగా అలుగు



**నేటి సాక్షి జిన్నారం:** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని రాయించేరువు భారీగా అలుగు పారడం తో జిన్నారం నుండి జంగంపేట్ వెళ్లే దారిలో రోడ్డు పై నుండి నీరు ప్రవహిస్తునందున రోడ్డు మూసి వేయడం జరిగింది. కావున అటువైపు ప్రజలు వెళ్ళకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేసిన మున్సిపల్ కమీషనర్ తిరుపతి, భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## ఘనంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు

**పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతులు**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని ఎస్వీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో శనివారం కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, మరియు డివిజన్ పరిధిలోని 50 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, వారి సతీమణి మాధవి, స్త్రీలకు పూలు, పండ్లు, చీరె, గాజులతో ఘనంగా శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిడిపిఓ మమత, సూపర్వైజర్ లు పద్మ, నాగమణి, లీలా కుమారి, బ్లాక్ కో-ఆర్డినేటర్, కవితతదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ



**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాంతం కష్టపడి పోరాడిన మహనీయుడు బాపూజీ అని, అందుకే ఆయనను తెలంగాణ తండ్రి అని గౌరవంగా పిలుస్తారని తెలిపారు.

**సమాజ సేవకే అంకితం**

ప్రజల కోసం పదవులు, పదవీ ప్రలోభాలను త్యజించి, తన సంపూర్ణ జీవితం సమాజ సేవకే అంకితం చేశారని గుర్తు చేశారు. ఆయన 1969లో జరిగిన తెలంగాణ ఉద్యమానికి పునాది వేసి, ఆ తరువాతి తరాలకు స్ఫూర్తి నిచ్చిన మహెూన్నత నాయకుడని పేదల కోసం, రైతుల కోసం, వెనుకబడిన వర్గాల కోసం ఎల్లప్పుడూ పోరాడిన ఆచార్య బాపూజీ జీవితమే త్యాగానికి ప్రతీక

**చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు**

యువత బాపూజీ ఆలోచనలు, పోరాట స్ఫూర్తి, ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తేనే తెలంగాణ నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు, ఆయన సేవలు, త్యాగాలు తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ఇట్టి కార్యక్రములో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎక్కల్ దేవి నవీన్, ఆడెపు నరేశ్, పద్మశాలి సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్,గడ్డం మధు, చెన్న విశ్వనాథం, అందే రమేష్,మిట్టపెల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు..

# దేశ పురోగతిలో తిరుపతి ఐఐటీ ప్రధాన భూమిక

**వైసీపీ ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ప్రశంస**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** దేశ పురోగతిలో తిరుపతి ఐఐటీ ప్రధాన భూమిక పోషిస్తుందని తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి ప్రశంసించారు. తిరుపతి ఐఐటీ శాశ్వత క్యాంపస్ అభివృద్ధి పనుల్లో భాగంగా రూ. 2313 కోట్ల అంచనాలతో ఫేజ్-బీ పనులకు శనివారం ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో భూమి పూజ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ తిరుపతి ఐఐటీ రెండో దశ నిర్మాణానికి శంకుస్థాపన జరగడం ఈ ప్రాంతానికి గర్వకారణమన్నారు. అలాగే చారిత్రక రోజన్నారు. ఇది కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాదు యువత ఉజ్వల భవిష్యత్ నిర్మాణమన్నారు. ఇందుకోసం సుస్థిరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, విద్యార్థుల ఆవిష్కరణలకు, పరిశోధనలకు కొత్త దారులు తీసుకువస్తున్న ప్రాజెక్టుగా ఆయన అభిప్రాయపడ్డారు. తక్కువ సమయంలోనే ఐఐటీ పరిశోధన ఫలితాలు అందుతున్నాయని ఆయన ప్రశంసించారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన డీఆర్డీఏ, టాటా, జేఎస్‌డబ్ల్యూ లాంటి సంస్థలతో తిరుపతి ఐఐటీ సమన్వయంతో ముందుకెళుతూ పరిశ్రమలకు బలం చేకూర్చి, స్థానిక ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపిందన్నారు. అదే సమయంలో ఈ ప్రాంతంలోని మామిడి, టమాటా రైతులకు ఉపయోగపడేలా ఆహార ప్రాసెసింగ్ రంగంపై కూడా ఐఐటీ తిరుపతి దృష్టి సారించిందన్నారు. వ్యవసాయ రంగానికి కూడా తన పరిశోధన ఫలాల్ని అందిస్తోందని ఆయన కొనియాడారు. దీని ద్వారా రైతులకు సాంకేతికత, ఆవిష్కరణలు, వృద్ధి అందుబాటులోకి వస్తాయన్నారు. రెండో దశలో సుమారు 2,500 మంది విద్యార్థులకు సేవలందించనున్న ఈ సంస్థ యువతకు, ప్రాంత అభివృద్ధికి గొప్ప తోడ్పాటు అందిస్తోందన్నారు. ఈ ప్రాజెక్టును ఆమోదించి తిరుపతికి కేటాయించినందుకు గాను ప్రధానమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేశానికి నిజమైన దూరదృష్టి గల నాయకుడైన ఆయన ఎప్పుడైనా తిరుపతి అభివృద్ధి కోసం కోరినప్పుడు అపారమైన సహకారం అందిస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ ప్రాంత ప్రజల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎంపీ మద్దిల గురుమూర్తి పేర్కొన్నారు. ప్రధాని చొరవతో అభివృద్ధి పనులు చేపట్టడంతో విద్యార్థులు తమ కలల్ని సాకారం చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. దేశాన్ని ముందుకు నడపడంలో ఐఐటీ నుంచి వచ్చే యువత కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు. మరీ ముఖ్యంగా తన సొంత మండలంలో ఉన్న ఐఐటీకి అదనపు సౌకర్యాలు కల్పించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలన్నారు. గతంలో వైసీపీ హయాంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి ఐఐటీ మొదటి ఫేజ్ నిర్మాణానికి ఎంతో తోడ్పాటు అందించారన్నారు. దేశం ప్రగతి పథంలో ముందుకెళ్లడానికి ప్రత్యేక భూమిక తిరుపతి ఐఐటీ పోషిస్తోందన్నారు. ఇలాంటి కార్యక్రమంలో తాను పాల్గొనడం సంతోషంగా, గర్వంగా వుందన్నారు.

# జగిత్యాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు ) సెప్టెంబర్ 27 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఐటీఐని ఆధునిక సాంకేతిక పరికరాలతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ATC గా మార్చి ఏర్పాటు చేసిన కేంద్రాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారితో కలిసి నేడు ప్రారంభించారు. టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంతో 6 కోట్లు 70 లక్షల రూపాయల వ్యయంతో ఈ కేంద్రం ఏర్పాటుచేయగా, సుమారు 45 కోట్ల విలువైన ఆధునిక యంత్ర పరికరాలు విద్యార్థుల శిక్షణ కోసం అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు చేరువ కావడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింతగా పెరుగుతాయి అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతీ జిల్లాలో ఇలాంటి ఆధునిక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం వెనుక ఉద్దేశ్యం యువతకు గ్లోబల్ స్థాయి నైపుణ్యాలు అందించడం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఐటీఐ ప్రిన్సిపాల్ రవీందర్, ఎమ్మార్వో వరంధన్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డతండాలో మెగా హెల్త్ క్యాంప్

- సంస్కృతి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రోగులకు ఉచిత మందుల పంపిణీ..
- సొమ్లా నాయక్ సతీమణి బుచ్చమ్మ జ్ఞాపకార్థంగా క్యాంప్..

1000 మందికి 100 రకాల ఉచిత మందుల పంపిణీ..



**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 27 :** “ఆరోగ్యమే మహా భాగ్యం” అంటారు .. పేదలకు ఖరీదైన వైద్యం అంటే ఖర్చుతో కూడుకున్నది .. ఒక్కోసారి రోగాల భారిన పడితే ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి పేదల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసింది ఓ కుటుంబం.. వేలమంది రోగులకు వేల రూపాయల విలువైన మందులు, కిట్ ఉచితంగా అందించి, పేదలకు చేయుతగా నిలిచారు.. కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండ గ్రామంలో శనివారం సంస్కృతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు.. గ్రామానికే చెందిన భానోత్ సొమ్లా నాయక్ సతీమణి బానోత్ బుచ్చమ్మ జ్ఞాపకార్థంగా ఆమె వర్ధంతి రోజును పురస్కరించుకుని గత 17 ఏళ్లుగా ఎర్రగడ్డతండ గ్రామంలో కుటుంబ సభ్యుల చొరవతో సంస్కృతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రంగరాజన్ శ్రీనివాసన్ ఆయన సతీమణి అనురాధ సహకారంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తూ వస్తున్నారు.. మెగా హెల్త్ క్యాంప్ ద్వారా శనివారం ఎర్రగడ్డతండా , దుబ్బతండ , కొత్తూరు ,గోపతండ , గొల్ల గూడెం అయిదు గ్రామాల నుంచి వచ్చిన దాదాపు 1000 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం 100 రకాల మందులను ఉచితంగా పంపిణీ చేశారు.. ఈ మెగా హెల్త్ క్యాంప్ కు వచ్చిన రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సొమ్లా నాయక్ కుమారులు హట్యా నాయక్ , శ్రీనివాస్ , మనమళ్ళు ప్రవీణ్ కుమార్ ,ప్రశాంత్ కుమార్ ,రాహుల్ రాజ్ ,అర్జున్ తేజ్ , అల్లుళ్ల మోతిలాల్ , అమ్రు లు మంచి ఏర్పాట్లు చేశారు .. ఎంఎస్ఎన్ లెబరేటరీకి చెందిన షేక్ ఖాజా , శ్రీనివాస్ ,పవన్ ,నరసింహ రావు ,సత్య ,నందన్ ,శ్రీనాథ్ ,శ్రీకాంత్ వాలంటరీ బాధ్యతలు తీసుకునీ క్యాంపును విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన 12 మంది వైద్య సిబ్బంది , నలుగురు ఆశ, ఐదుగురు అంగన్వాడీ కార్యకర్తలు పూర్తి స్థాయిలో సహకారం అందించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామచంద్ర నాయక్ , శ్రీను , వెంకట్ రెడ్డి , జర్పుల శ్రీనివాస్ నాయక్ , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు..

# వార్డు సభ్యుల రిజర్వేషన్ల పై అఖిలపక్ష సమావేశం

- గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల రిజర్వేషన్ల పై అఖిలపక్ష సమావేశం
- మరికల్ ఎంపీడీవో కొండన్న....



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 27 :** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం వార్డు సభ్యుల రిజర్వేషన్లపై అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మరికల్ మండల ఎంపీడీవో కొండన్న మాట్లాడుతూ లక్కీ డ్రిప్ ద్వారా తీయడం జరుగుతుందని ఆయన వివరించారు. అప్పంపల్లి మూడో వాడు జనరల్ లేడీ కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఐదో వాడు బీసీ లేడికి వచ్చిందన్నారు. పల్లె గడ్డ గ్రామంలోని ఒకటో వార్డు బిసి,రెండవవాడు బిసి లేడికి, మూడోవ వార్డు జనరల్ లేడీ, నాలుగో వార్డ్ బిసి, ఆరవ బిసి లేడీ, ఎనిమిదో వార్డు జనరల్ లేడీ లకు కేటాయించడం జరిగిందన్నారు. పసుపుల గ్రామంలో ఒకటో వార్డు ఎస్సీ లేడీ కి, రెండో వార్డు బీసీ లేడీ కి కేటాయించడం జరిగింది అన్నారు.అదేవిధంగా జిన్నారం గ్రామంలో ఏడో వార్డు బిసీ లేడీ, ఎనిమిదో వార్డు జనరల్ ఏడికి కేటాయించడం జరిగిందన్నారు.తొమ్మిదో వార్డు బీసీ లేడీ, లకు కేటాయించడం జరిగిందన్నారు. కనుమనూరు గ్రామంలో ఒకటో వార్డు ఎస్సీ జనరల్, ఎనిమిదో వార్డు ఎస్సి లేడీ లకు కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా మాధ్వార్ గ్రామంలోని ఆరవ వార్డు బీసీ లేడీ కి కేటాయించడం జరిగిందన్నారు. మరికల్ గ్రామంలో నాలుగవ వార్డు జనరల్ లేడీ, ఐదో వార్డ్ జనరల్ లేడీ లకు కేటాయించడం జరిగిందన్నారు. పెద్ద చింతకుంట గ్రామంలో 9వ వార్డు బీసీ లేడీ, పదో వార్డు బీసీ లేడీ లకు కేటాయించడం జరిగిందన్నారు. పూసల్పాడు గ్రామంలో తొమ్మిదో వార్డు బీసీ లేడీ లకు కేటాయించడం జరిగిందన్నారు. రా కొండ గ్రామంలోని తొమ్మిదో వార్డు బీసీ లేడీ లకు కేటాయించడం జరిగిందన్నారు. పీలేరు గ్రామంలో తొమ్మిదో వార్డు ఎస్సీ లేడీ కి కేటాయించడం జరిగిందన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధార్ ఈ కేవైసి చేయించుకోవాలి



- ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఆధార్ ఈ కేవైసి చేయించుకోవాలి
- అంకెపాక జనార్ధన్ ఫీల్డ్అసిస్టెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు.

**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 27:**ఉపాధిహామీ జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఆన్లైన్ లో ఆధార్ కేవైసీ చేయించుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అంకెపాక జనార్ధన్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి సంబంధించి జాబ్ కార్డు లో ఉన్న ప్రతి ఒక్క సభ్యులు ఆధార్ కేవైసీ చేయించుకుంటేనే ఉపాధి హామీ పైసలు మరియు ఉపాధి హామీ పనికి రావడానికి అవకాశం ఉంటుందని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలకు కూడా ఉపాధి హామీ జాబ్ కార్డ్ అనుసంధానం చేస్తున్నారు కాబట్టి తప్పకుండా ప్రతి ఒక్కరు ఆధార్ కేవైసీ చేయించుకోవాలని తెలియజేయడం జరిగింది తెలంగాణ గవర్నమెంట్ ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి కూడా ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉన్నవారికి మాస్టర్ ద్వారా 90 పని దినాలకు 27 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఆధార్ కేవైసీ గ్రామపంచాయతీ వద్ద ఉపాధి హామీ పథకానికి సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్ లు ఆన్లైన్లో ఆధార్ కేవైసీ చేస్తున్నారు కావున జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి వినతి

- చొక్కారావు పల్లె వద్దు యాస్వాడ ముద్దు
- జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):**గన్నేరువరం మండలంలోనికి చెందిన సుమారు 500 మంది తో బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపత్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరియు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విడివిడిగా కలిసి వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల నిర్ణయం మేరకు గన్నేరువరం యాస్వాడ మీదిగా కరీంనగర్ కు బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. దీనికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. సానుకూలంగా స్పందించడం జరిగింది గన్నేరువరం మైలారం కాసింపేట్ మాదాపూర్ హనుమాజ్ పల్లి గ్రామాల నుండి స్వచ్ఛందంగా వచ్చి విజయవంతం చేసినందుకు పేరుపేరునా సంపతి ఉదయ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి మన్మోహన్ రావు, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, డాక్టర్ పుల్లెల పవన్ కుమార్, మాజీ సర్పంచ్ పుల్లెల లక్ష్మణ్,గంప వెంకన్న, న్యాత సుధాకర్, విలాసాగరం రామచంద్రం, పుల్లెల సాయి కృష్ణ, పుల్లెల శ్రీకాంత్,తిరుపతి పుల్లెల రాము బుర్ర మల్లయ్య గౌడ్, పుల్లెల జగన్మోహన్ పుల్లయ్య బొడ్డు బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి

- కొండ లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలలో జగిత్యాల జిల్లా తొలి జెడ్పి చైర్మన్ దావ వసంత సురేష్ లి
- కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా ఈరోజు జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ గారి నివాసంలో వారి చిత్రపటానికి నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ గారు.



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరెళ్ల బాపు ) :**జగిత్యాల (సెప్టెంబర్ 27):కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ.స్వాతంత్ర్య ఉద్యమం నుండి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు పలు ప్రజా పోరాటాల్లో పాల్గొన్న గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ గారు.కేసీఆర్ గారి సారథ్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి నివాసం జల దృశ్యం లో పురుడు పోసుకుంది. మలిదశ ఉద్యమానికి వారు అందించిన సేవలు మరువలేనివి. రాష్ట్ర సాధన తర్వాత కేసీఆర్ గారి ప్రభుత్వం ట్యాంక్ బండ్ వద్ద వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి హార్టికల్చరల్ యూనివర్సిటీకి కొండ లక్మన్ బాపూజీ పేరు పెట్టుకుని వారిని గౌరవించింది.అనుగారిన వర్గాలు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వెన్నెముకలా పనిచేసిన గొప్ప నాయకుడు అని అన్నారు.కొండ లక్ష్మణ్ గారి స్ఫూర్తితో కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని 10 సంవత్సరాలు వారి ఆశయ సాధనకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ వైపు కేసీఆర్ గారు నడిపించారు అని అన్నారు.చేనేత సహకార ఉద్యమం చేసినా కొండ లక్ష్మణ్ బాపూజీ గారి స్ఫూర్తి తో కేసీఆర్ గారి సారథ్యంలో చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని బతుకమ్మ చీరాల కార్యక్రమం చేసి చేనేత కార్మికుల ఆత్మ హత్యలు నివారించిన ఘనత కేసీఆర్ గారిది. కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై జిఎస్టి పెంచి చేనేత కార్మికులు మరియు సామాన్య ప్రజల నడ్డి విరిచిందని అన్నారు.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరంలో కూడా బతుకమ్మ చీరలు పంపిణీ చేయలేదు ఈ సంవత్సరం కూడా చేనేత కార్మికులు అందించడం లేదని వారి మీద నిందలు వేయడం వారి పాలనకు నిదర్శనం అని అన్నారు.మళ్లీ తెలంగాణకు కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయితేనే కొండ లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయాలు, కలలు నెరవేరుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ బర్కం మల్లేష్ తెలు రాజు నాయకులు వెంకటేశ్వర్ రావు నీలి ప్రతాప్ సన్నిత్ రావు md చాంద్ తదితరులు ఉన్నారు.

# లలిత త్రిపుర సుందరి దేవిగా అలరించిన వైష్ణవి మాత



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో దసరా నవరాత్రులలో ఆరవ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన వైష్ణవి దేవి,అమ్మవారికి ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయమే పంచామృత అభిషేకాలు ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయ-ంమేఅనంతరం సౌందర్యలహరి పారాయణం చేస్తూ అమ్మవారికి ఎంతో ఇష్టమైన తామరులతో అమ్మవారిని అలంకరించి శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు పుంగనూరు చౌడేపల్లి పుదీపట్ల చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు ఈరోజు ఉబేదారులుగా పుంగనూరుకు అడ్వకేటర్ వెంకట్రామయ్య సెట్టి, శైలేందర్ కుమార్ ధర్మపత్ని భాగ్యలక్ష్మి, కదిరికి చెందిన లక్ష్మణ్ కుమార్ ధర్మపత్ని నందిని గా వ్యవహరించారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

# జడ్పిటిసి-ఎంపీపీ రిజర్వేషన్ల ఖరారు

**నారాయణపేట జిల్లాలో**



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 27:** నారాయణపేట జిల్లాలోని 13 మండలాల్లో జడ్పిటిసి ఎంపీపీ రిజర్వేషన్లను శనివారం జిల్లా పంచాయతీ అధికారులు ప్రకటన విడుదల చేశారు **జెడ్పిటిసిలు రిజర్వేషన్లు ఇలా** :మద్దూరు... ఎస్టి కోస్గి.... ఎస్సీ మహిళా ఉట్కూరు.. బిసి జనరల్ దామరగిద్ద... బీసీ జనరల్ మాగనూరు.. బీసీ మహిళ నర్వ.... బిసి మహిళా నారాయణపేట... బీసీ జనరల్ మరికల్.. బీసీ జనరల్ గుండు మాల్.. బిసి మహిళా కృష్ణ... జనరల్ మహిళ మక్తల్.. జనరల్ కొత్తపల్లి.. జనరల్ మహిళ ధన్వాడ... జనరల్ జిల్లాలోని **ఎంపీపీ రిజర్వేషన్లు ఇలా :** మద్దూరు... ఎస్టి జనరల్ కోస్గి... ఎస్సీ మహిళా ఉట్కూరు... ఎస్సీ జనరల్ దామరగిద్ద.. బీసీ జనరల్ మాగనూరు.. బీసీ జనరల్ నర్వ.... బిసి మహిళా నారాయణపేట... బీసీ మహిళ మరికల్.... బీసీ జనరల్ కృష్ణ.... జనరల్ మక్తల్.. జనరల్ మహిళ గుండు మాల్.. జనరల్ మహిళ కొత్తపల్లి..... జనరల్ ధన్వాడ ......జనరల్ ఈ పద్ధతి ప్రకారం గా జిల్లాలో ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను రిజర్వేషన్ ఖరారు చేసినట్లు అధికారులు అధికారులు అధికారికంగా ప్రకటన చేశారు.

# మరికల్ లో జోరుగా వర్షాలు

**రోడ్లపై ప్రవహిస్తున్న వర్షం నీళ్లు....**



**నేటి సాక్షి ,నారాయణపేట, సెప్టెంబర్ 27 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో జోరుగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మరికల్ పెద్ద చెరువు అలుగు పారడంతో వర్షంనీళ్లు రోడ్లపై ప్రవహించడంతో శనివారం మరికల్ మండల కేంద్రంలోని మహబూబ్నగర్ వెళ్లే రహదారిలో ఉన్న పెట్రోల్ బంకు దగ్గర రాకపోకలకు ప్రయాణికులకు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇరిగేషన్ అధికారులు వస్తారు చూస్తారు వెళ్లిపోవడమే తప్ప శాశ్వత పరిష్కారం లేదని వివిధ ప్రజా సంఘాల నాయకులు అధికారుల పనితీరుపై విమర్శిస్తున్నారు. ఇలా ప్రతి సంవత్సరం కురిసే వర్షాలకు పెట్రోల్ బంకు దగ్గర వర్షం నీళ్లు రోడ్లపై ప్రవహించడంతో రోడ్లు దెబ్బతింటున్నాయని ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి అల్లునీర్లు కాలువల ద్వారా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు వివిధ సంఘాల నాయకులు కోరుతున్నారు.

# వాగు అనుకుంటున్నారా? గ్రామపంచాయతీ దారి



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 27:**వాగు అనుకుంటున్నారా. గ్రామ పంచాయతీకి వెళ్లే ప్రధాన దారి. నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కి వెళ్లాలంటే చిన్న,పెద్ద వర్షానికి ప్రధాన దారి గుండా నీరు మోకాలు మునిగేంత వరకు నీరు నిల్వడం వల్ల గ్రామ పంచాయతీకి అవసరం నిమిత్తం వచ్చే గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నామంటూ వాపోతున్నారు. మండల అధికారులు వెంటనే స్పందించి ప్రధాన దారి గుండా నీరు నిలవకుండా మురికి కాల్వలను ఎప్పటికప్పుడు మురికి నీరు ప్రవహించేలా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# బాలు స్మృతి లో నేడే స్వర నీరాజనం :




**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 27 :** మైథిలి మ్యూజికల్ ఆర్కెస్ట్రా మిర్యాలగూడ ఆధ్వర్యంలో అమర గాయకులు బాలసుబ్రమణ్యం స్మృతిలో వర్ధమాన గాయనీ గాయకుల చేత ఆదివారం సినీ గీతాలాపన కార్యక్రమం ఉంటుందని ఈవెంట్ నిర్వాహకులు మేనేజర్ మైథిలి తెలిపారు. ఈ సందర్భంగా మైథిలి మాట్లాడుతూ ఆదివారం మిర్యాలగూడ లోని రైల్వే స్టేషన్ రోడ్డు లో గల స్విమ్మింగ్ పూల్ నందు స్వర నీరాజనం నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ, ఆంధ్ర లోని వివిధ జిల్లాల నుండి వచ్చిన గాయనీ గాయకులు లైవ్ ట్రాక్ పైన పాటలు పాడుతారని ఇట్టి కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి మిర్యాలగూడ కళావేదిక, సహకరించిన దాతలకు ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్న గాయనీ గాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా సన్మానం

## పాశం నరసింహరావుని సన్మానించిన దేవాదాయ శాఖ మాజీ చైర్మన్ గొనెమోని శివశంకర్ ముదిరాజ్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల గ్రామం జన్నగూడ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మత్స్యకారుల రాష్ట్ర సెక్రెటరీ నరసింహారావు రావడంతో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గోనెముని శివ శంకర ముదిరాజ్, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ మెంబర్స్ మాట్లాడుతూ నరసింహారావు పై ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మత్స్యకారుల పట్ల ప్రతి విషయంలో న్యాయం జరిగే విధంగా ఆ భగవంతుడు ఆశీస్సులు అందజేయాలని కోరారు అలాగే ఉన్నత పదవులకు సైతం వెళ్లాలని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పిట్టల శ్రీశైలం ఉప్పునూతల యాదయ్య పంతులు, మురళీకృష్ణ, శ్రీనివాసరావు, మునగని నవీన్, ఎరుకల సహదేవ్ లాలయ్య, తుల సురేష్ గౌడ్, కందికంటి బాబు, గొనెముని శ్రీకాంత్, దొండ శ్రీశైలం మరియు భక్తులు పాల్గొనడం జరిగింది

# సారె సమర్పించిన న్యాయవాది ముమ్మడి లీలాకృష్ణ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని సూరావారిపల్లి సమీపంలో ఉన్న సురభి గో సంరక్షణ శాలలో శనివారం అన్నపూర్ణాదేవి అలంకరణలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ రకాల సుగంధ భరితమైన ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు నూతన వస్త్రాలు దరింపజేసి పలు రకాలుగా పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు గోమాత కు ప్రత్యేక పూజలు చేసిన ప్రముఖ న్యాయవాది ముమ్మడి లీలాకృష్ణ కుటుంబ సమేతంగా కలిసి మేళా తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారికి సారె సమర్పించిన అనంతరం ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు

# అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో భారత్ స్థానం ఖాయం

## ది అపోలో యూనివర్సిటీ వీసీ డా. వినోద్ భట్




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, సెప్టెంబర్ 27:** స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అంచెలంచెలుగా భారత్ అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తోందని ది అపోలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ అన్నారు. యూనివర్సిటీ లీడర్‌షిప్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన వికసిత్ భారత్ క్విజ్%-%2026 కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ %-% "స్వాతంత్ర్య సమయానికి దేశంలో కేవలం 50 యూనివర్సిటీలు మాత్రమే ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 1150కి పెరిగింది. హెల్త్, ఎడ్యుకేషన్ రంగాలలో ప్రైవేట్ సెక్టారు కీలక పాత్ర పోషిస్తోంది. నాణ్యమైన విద్య అందు బాటులోకి రావడంతో పాటు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. సుస్థిర రాజకీయ నాయకత్వంతో భారత్ త్వరలోనే అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుతుంది" అని తెలిపారు. జిల్లా యూత్ ఆఫీసర్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ – "స్వాతంత్ర్యం సమయానికి నిరక్షరాస్యత, పేదరికం ప్రధాన సవాళ్లు. 1960–70 దాకా యువతలో సంతకాలు చేయలేని స్థితి ఉండేది. అయితే ప్రభుత్వం విద్య, నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి సారించడం వలన నేటి యువత గ్లోబల్ స్థాయిలో ఎదిగారు" అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, లీడర్‌షిప్ క్లబ్ కోఆర్డినేటర్, డీన్ డాక్టర్ రామయ్య ఇటుమల్ల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటిన విద్యార్థులు

స్వచ్ఛత హీ సేవా (ఎస్ ఎచ్ ఎస్) క్యాంపెయిన్–2025లో భాగంగా ది అపోలో యూనివర్సిటీ ఎకో క్లబ్ ఆధ్వర్యంలో, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమం శనివారం సాయంత్రం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. "పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటడం మాత్రమే కాక వాటిని కాపాడుకోవడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హేమాద్రిరెడ్డి, ఎకో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఫిరోజా బేగమ్, వాలంటీర్లు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శ్రీ కళ్యాణవెంకన్న కు సారె సమర్పించిన హరికృష్ణారెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలో వెలసిన శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి 18వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామి వారు కల్పవృక్ష వాహనం పై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి సారె సమర్పించేందుకు వచ్చిన అవిలాల గ్రామ ప్రజలకు చంద్రగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆలయ ధర్మకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ విద్యార్థి విభాగ అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అపూర్వమైన స్వాగతం పలికి ఆహ్వానించారు అవిలాల ఎంపీటీసీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయుకులు హరికృష్ణ రెడ్డి మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా స్వామి వారికి సారె సమర్పించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఆర్టీఐ విభాగ అధ్యక్షుడు శివ, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకుడు ధనంజేయ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి,మునిరత్నం,దేవ యాదవ్ గ్రామ ప్రజలు, మహిళలు,యువకులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

# చీరాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు భరోసా..!

- చీరాల అభివృధి,రాజకీయ అంశాల పై కొద్దిసేపు చర్చించిన ఎమ్మెల్యే కొండయ్య
- నియోజకవర్గ అభ్యున్నతికి అన్ని విధాల తోడ్పాటు ఉంటా



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (చీరాల) :** చీరాల అభ్యున్నతికి అన్ని విధాల సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు స్థానిక ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యకి భరోసా ఇచ్చారు. ఏపీ శాసనసభ సమావేశాల అనంతరం అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలో లేవనెత్తిన ముఖ్యమైన అంశాలు అయినటువంటి రైల్వే పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కుందేరు ప్రక్షాళనకు నిధులు మంజూరు, చేనేత టెక్స్ టెక్స్ పార్క్ నిర్మాణ ప్రతిపాదన , చీరాల తీర ప్రాంతాన్ని పర్యాటకరంగా అభివృద్ధి చేసేందుకు నిధుల మంజూరు తదితర అంశాల గూర్చి సీఎం చంద్రబాబుకి ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య క్షుణ్ణంగా వివరించారు. ఇదే క్రమంలో నియోజకవర్గంలోని రాజకీయ ప్రస్తుత పరిస్థితుల పై చర్చసాగింది. మరోవైపు సోషల్ మీడియాలో ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్న సందర్భాన్ని ఎమ్మెల్యే కొండయ్య సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చీరాల అభివృద్ధి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. చీరాల ప్రాంతం తెదేపాకు కంచుకోట అన్ని విధాల ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తమ పై ఉందన్నారు. బీసీలు ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో వారి అభ్యున్నతికి కూడా పెద్దపీట వేస్తామని భరోసా కల్పించారు. ఇదే క్రమంలో చేనేత టెక్స్టైల్ వర్క్ వీలైనంత త్వరలో నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. మొత్తంగా చీరాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు అన్ని విధాల సహకరిస్తామని ఎమ్మెల్యే కొండయ్యకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# మంత్రి అచ్చెన్నతో ఎమ్మెల్యే ఏలూరి భేటి

- నల్ల బర్లీ పొగాకు రైతుల ఇబ్బందులపై మంత్రికి వివరణ
- సకాల కాలంలో రైతులకు ధర కల్పిస్తాం
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు హామీ



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తో శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా నల్ల బర్లీ పొగాకు రైతుల ఇబ్బందులు, వారికి సరైన ధర కల్పించడం, మార్కెట్‌లో అనిశ్చిత, వాతావరణం, ప్రభుత్వ కొనుగోలు విధానంపై చర్చించారు. నల్ల బర్లీ పొగాకు రైతులు పెద్ద ఎత్తున తమ పంటను విక్రయించడానికి ప్రయత్నిస్తున్నా, ఇంకా మిగిలిన మొత్తం పంటను త్వరితగతిన కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. .ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన కొనుగోళ్లు రైతులకు కొంత భరోసా కల్పించినప్పటికీ, ఇంకా మిగిలి ఉన్న బర్లీ పంటను పూర్తిగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పొగాకు రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను త్వరితగతిన పరిస్కరించాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ఈ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని చెప్పారు. పంటకు సరైన ధర, కొనుగోలు సదుపాయం కల్పించడంలో లోపాలు రాకుండా చూడాలని కోరారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, మరింత వేగంగా చర్యలు తీసుకున్నందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతం అయితేనే రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
28 సెప్టెంబర్2025


# వెంకట్ శారీ హబ్ ను ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు

- **వెంకట్ శారీ హబ్ ను ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** బాపట్ల పట్టణం ఆంజనేయ స్వామి ఆలయం సెంటర్లో సిటీ యూనియన్ బ్యాంక్ ఎదురు మాజీ సైనికుడు గంపాల వెంకట సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకున్న వెంకట్ శారీ హబ్ మెగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి శారీ హబ్ ను ప్రారంభించి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర మాట్లాడుతూ, నీతి నిజాయితీ కి మారుపేరుగా చెప్పుకునే మాజీ సైనికుల కుటుంబ సభ్యులు వ్యాపార రంగాన అడుగుపెట్టడం సంతోషదాయకం అని తెలియ జేశారు. లాభాపేక్ష లేకుండా సరసమైన ధరలతో పేద బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటు ధరలతో సమాజ శ్రేయస్సే ధ్యేయంగా వ్యాపారా రంగంలోకి వచ్చిన వారిని ప్రోత్సహించవలసిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉంది అని తెలియ జేసి, వెంకట్ శారీ హబ్ ను బాపట్ల పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎక్కువుగా ఆదరించాలి అని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, జడ్పీటీసీ, రాష్ట్ర అసోసియేషన్ కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, బాపట్ల జాయింట్ సెక్రటరీ పీటా సారధి, బాపట్ల జిల్లా అసోసియేషన్ కోశాధికారి షేక్ నిజాముద్దీన్, సీనియర్ మాజీ సైనికులు కె ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్, అబ్దుల్ రజాక్, అట్ల శివ కేశవ రెడ్డి, షేక్ ఖలీల్, తాడివాక రుక్మధర రావు, డి వెంకటేశ్వర్లు, సుబ్బా రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# పర్యాటక శాఖ పోటీల్లో దేవరకద్ర విద్యార్థుల ప్రతిభ



- **అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం**

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 27 :** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర కు చెందిన 5 గురు విద్యార్థినులు ప్రతిభను చాటారు. డి పి ఆర్ ఓ శ్రీనివాసులు అధ్యక్షతన శనివారం మహబూబ్ నగర్ లోని కలెక్టరేట్ లోని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ చేతుల మీదుగా ప్రతిభ చాటిన విజేతలకు బహుమతులను, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలో 9వ తరగతి చదువుతున్న బి.గౌతమి ( జడ్పీ హెచ్ ఎస్ డోకూరు) ప్రథమ బహుమతి , 9వ తరగతి చదువుతున్న నౌషిన్ బేగం ( జడ్పీ హెచ్ ఎస్ గోపన్ పల్లి) కు ద్వితీయ బహుమతి లభించింది. అదేవిధంగా వక్తృత్వ పోటీల్లో నేహా తబస్సుం ( యం పి హెచ్ ఎస్ ఉర్దూ మీడియం, దేవరకద్ర) కు ప్రథమ బహుమతి, పదవ తరగతి విద్యార్థి సాయి ప్రియ ( జడ్పీ హెచ్ ఎస్ డోకూరు) కు ద్వితీయ, తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఆర్. స్వప్న ( జడ్పీ హెచ్ ఎస్ డోకూరు ) కు తృతీయ బహుమతి లభించింది. ప్రతిభ చాటిన విద్యార్థినులు జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి పి ఆర్ ఓ శ్రీనివాసులు, విద్యాశాఖ కు చెందిన సి యం ఓ సుధాకర్ రెడ్డి ల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందు కున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, ఆయా పాఠశాలల గైడ్ ఉపాధ్యాయులు శ్రీపాల్ రెడ్డి, అబ్దుల్ సలాం, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లా స్థాయిలో ప్రతిభను చాటి బహుమతులను ప్రశంసా పత్రాలను అందుకున్న విద్యార్థులను యం ఈ ఓ బలరాం, స్కూల్ కాంప్లెక్స్ జి హెచ్ యం కె.నాగేంద్రమ్మ, జడ్పీ హెచ్ ఎస్ గోపన్ పల్లి జి హెచ్ యం అబ్దుల్ హాక్, ఉర్దూ మీడియం పాఠశాల హెచ్ యం అబ్దుల్ సలాం తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

# ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

- **నేడు కందుకూరుకి సీఎం రాక**
- **కేఎల్ఆర్**
- **మీరాన్ పేటలో ఫ్యూచర్ సిటీలో.. సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ శిలాపథకం ఆవిష్కరణ**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మీరాన్ పేటలో ఫ్యూచర్ సిటిలో భూమిపూజ, శిలాఫలకం ఆవిష్కరణకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.రేపు ముఖ్యమంత్రి పాల్గొనే స్థలాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు.మామిడిపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారు సహా కాంగ్రెస్ నాయకులు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గాన్ని మహానగరం మార్చుతున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రతీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు.

# సైబర్ వారియర్స్ కి టీ-షర్టులు పంపిణీ




**జిల్లా ఎస్ పి కే నారాయణరెడ్డి**

**నేటి సాక్షి వికారాబాద్:** జిల్లా ఎస్పీ సైబర్ నేరాల పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు జిల్లా సైబర్ వారియర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, (టీజీసీఎస్ బీ) తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కార్యలయం నుండి అందించిన ప్రత్యేక టీ-షర్టులను జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్లో గల "సైబర్ వారియర్స్ " కి పంపిణీ చేశారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాల ధోరణిని ప్రస్తావిస్తూ ఆన్లైన్ మోసాలు ముఖ్యంగా ఆర్థిక మోసాలు (ఫైనాన్సియల్ ఫ్రాడ్స్), సోషల్ మీడియా దుర్వినియోగం (సోషల్ మీడియా మిస్స్), గుర్తు తెలియని లింక్‌లు, ఫిషింగ్ ) వంటి వాటిపై దృష్టి సారించాలి ఆని తెలిపారు. సైబర్ వారియర్స్ పాత్ర గురించి మాట్లాడుతూ సైబర్ నేరాల గురించి ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు,విద్యా సంస్థలకు అవగాహన కల్పించడంలో వారి క్రియాశీల పాత్ర యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. ఇతర సైబర్ నేరాల నుండి ఎలా సురక్షితంగా ఉండాలో ప్రజలకు వివరించాలని తెలిపారు.సైబర్ వారియర్‌లకు తదుపరి స్థాయి శిక్షణ (అడ్వాన్స్ ట్రైనింగ్) అవసరాలపై అభిప్రాయాలు తీసుకోవడం. డిజిటల్ ఫోరెన్సిక్స్ (డిజిటల్ ఫారెంజిక్స్) నేర పరిశోధనా పద్ధతుల (ఇన్వెస్టిగేషన్ మీతోడ్స్) గురించి ఎప్పటికప్పుడు శిక్షణ అందించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సైబర్ వారియర్స్ పాల్గొనడం జరిగింది.

# శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో శ్రీ మూర్తి అమ్మవారు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)** :శ్రీరంగరాజపురం : మండలంలోని వేణుగోపాలపురం పంచాయతీ సూపర్వ రాజపురం బీసీ కాలనీలో వెలసిన శ్రీ మూర్తి అమ్మవారి దసరా నవరాత్రులు ఉత్సవంలో భాగంగా రెండవ రోజు శనివారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ఉతిష్ట గణపతి షోడశ పూజ శ్రీ బాల త్రిపుర సుందరి హోమం, హోమ మంగళ హారతినీ నిర్వహించారు. ఆలయ అర్చకులు అధికారులు భక్తులకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించి ఆలయ ఆవరణలో హరికథ కాలక్షేపం సాంస్కృతిక కార్యక్రమా నిర్వహించారు. అనంతరం శ్రీ బాల త్రిపుర సుందరి అలంకరణలో శ్రీ మూర్తిఅమ్మవారినీ గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఉభయ దారులుగా సుబ్బమందడి, నాలి చిన్న పాపమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్త చిరంజీవులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మూడవసారి ఆలయ చైర్మన్ గా ఎన్నికైన కొండలరావుకు సన్మానం

**శాల్వాతో సన్మానించిన మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్**



**నేటి సాక్షి.కొడిమ్యాల సెప్టెంబర్ 27 :** కొడిమ్యాల మండలం నాచుపల్లి బృందావనం రిసార్ట్ అధినేత కొండల్ రావును.జగిత్యాల్ రురల్ మండలం పొలాస గ్రామం లోని శ్రీ పొలాస్తేశ్వర స్వామి ఆలయ కమిటీ నియామకం జరిగిన సందర్భంగా మూడవసారి నామినేట్ అయిన శ్రీ మర్రిపెల్లి కొండల్ రావు ని మాజీ శాసన సభ్యులుశ్రీ సుంకే రవిశంకర్. హిమ్మత్రావు పెట్ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు పునుగోటి కృష్ణారావు, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి. మాజి గ్రామ సర్పంచులు ఇతర నాయకులు కొండల్ రావుని శాలువాతో సత్కరించి అభినందించారు.

# దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు




**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 27 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం రైతులు 37 క్వింటాళ్ల అముదాలను విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ. 5909 ధర పలికింది. అలాగే అతి తక్కువగా కూడా అంతే ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

# గోశాలను దర్శించుకున్న సీరియల్ సినీ నటి కుమారి పూజిత




**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 27 :** నారాయణపేట జిల్లా కేంద్రములో శ్రీ సంత్ మత మూల మహా సంస్థానం - శక్తి పీఠం ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న.... శక్తి పీఠం సురభి గోశాలను సీరియల్ నటీ కుమారి పూజిత రెడ్డి గారు దర్శించుకోవడం జరిగింది. ఈ సంధర్భంగా ప్రత్యేక గోపూజలో పాల్గొని సకల దేవతా నివాసము ప్రత్యక్ష దేవత అయిన గోమాతల ఆశీస్సులు పొందడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# జగిత్యాల జిల్లా జడ్పీ, ఎంపీపీ రిజర్వేషన్లు ఖరారు

## 42 శాతం రిజర్వేషన్లతో లిస్ట్ రిలీజ్

**నేటి సాక్షి - జగిత్యాల( రాధారపు నర్సయ్య ) :** గ్రామీణ స్వయం పాలనా ఎన్నికల వేళ కీలకమైన జిల్లా పరిషత్ (జడ్పీటీసీ), మండల పరిషత్ (ఎంపీపీ) రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ప్రభుత్వం నిర్ణయించిన 42 శాతం రిజర్వేషన్ల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, బీసీ, మహిళా వర్గాలకు రిజర్వేషన్‌లు కేటాయించారు. దీంతో జడ్పీ చైర్మన్, ఎంపీపీ పోటీ దారుల సమీకరణలో మార్పులు తప్పవని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

**జడ్పీటీసీ సీట్ల పంపకం :** జిల్లా పరిషత్ స్థాయిలో..ఎస్సీ జనరల్ స్థానాలను గొల్లపల్లి, కొడిమ్యాలకు కేటాయించారు.ఎస్సీ మహిళ స్థానాన్ని మల్యాల, ఎండపల్లికి రిజర్వ్ చేశారు.బీసీ జనరల్ లో కోరుట్ల, మెట్ పల్లి, రాయికల్, సారంగాపూర్, వెల్గటూర్ మండలాలను కేటాయించారు.ఇక బీసీ మహిళ స్థానానికి జగిత్యాల అర్బన్, పెగడపల్లి, మేడిపల్లి, భీమారం సీట్లు రిజర్వ్ అయ్యాయి. జనరల్ కేటగిరీ కింద జగిత్యాల రూరల్, ధర్మపురి, ఇబ్రహీంపట్నం ఉండగా, జనరల్ మహిళ కోటాలో కథలాపూర్, బుగ్గారం, మల్లాపూర్ సీట్లు వచ్చాయి.

**ఎంపీపీ రిజర్వేషన్‌ల వివరాలు :** మండల పరిషత్ స్థాయిలో ఎస్సీ జనరల్ మల్యాల, కొడిమ్యాలకుబీ ఎస్సీ మహిళ బుగ్గారం, ఎండపల్లికి కేటాయించారు. బీసీ జనరల్ కింద భీమారం, గొల్లపల్లి, జగిత్యాల అర్బన్, కోరుట్ల, మేడిపల్లి, వెల్గటూర్, పెగడపల్లి ఉ ండగా, బీసీ మహిళ కింద రాయికల్ వచ్చింది.జనరల్ సీట్లు సారంగాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి, కథలాపూర్‌కు వెళ్ళగా, జనరల్ మహిళ కింద జగిత్యాల రూరల్, ధర్మపురి, మల్లాపూర్ రిజర్వ్ అయ్యాయి.

**రాజకీయ సమీకరణల్లో మార్పులు :** ఈ రిజర్వేషన్లతో స్థానిక రాజకీయ నేతల్లో కొత్త లెక్కలు మొదలయ్యాయి. కొందరు ఆశావహులకు అడ్డుకట్ట పడగా, మరికొందరికి అనుకోని అవకాశాలు దొరకనున్నాయి. ముఖ్యంగా మహిళా వర్గానికి గణనీయంగా సీట్లు రావడం పోటీ వాతావరణాన్ని మార్చబోతోందని అంచనాలు ఉన్నాయి.

# తెలంగాణ పోరాట యోధుడి విగ్రహ ఆవిష్కరణలో.. కేఎల్ఆర్, డిబిఆర్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల గొంతుకై నిలిచిన నిస్వార్థ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలో కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి,సీనియర్ నాయకుడు & టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ:-నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో,స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించిన నేత కొండా లక్ష్మణ్ బాపూజీ,తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా వదిలిన నిజమైన తెలంగాణ వాది,1969,2009-12 తెలంగాణ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న బాపూజీ,రాష్ట్ర చేనేత సహకార రంగానికి విశేష సేవలు అందించిన నాయకుడు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,మండల నాయకులు,యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు

# చేర్యాలలో బతుకమ్మ సంబరాలు




**నేటి సాక్షి చేర్యాల ఆగస్టు 27 :** తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ పండుగలో ఏడవ రోజు అయిన బతుకమ్మను చేర్యాలలో పలు కాలనీలలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు రంగురంగుల చీరలతో, పిల్లలు సంప్రదాయ వేషధారణలో పాల్గొని సందడి చేశారు. గంగరేగు, బంతి, చామంతి, గుమ్మడి పువ్వులతో అలంకరించిన బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి, జానపద గీతాలతో పాటలు పాడుతూ బతుకమ్మ ఆడినారు.

# శ్రీ కొండలక్ష్మణ్ బాపూజీ విగ్రహఆవిష్కరణ

- శ్రీ కొండలక్ష్మణ్ బాపూజీ విగ్రహఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ మరియు శ్రీరాములు అందెల
- ప్రజా పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ - శ్రీరాములు అందెల



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఈరోజు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ గారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పదవులను సైతం లెక్కచేయని త్యాగాధనుడు అతను ఒక్కడేనని, మలిదశ తెలంగాణ ఉద్యమ మార్గదర్శి, బడుగు బలహీన వర్గాల చైతన్యానికి ఆత్మ గౌరవానికి ప్రతీక బాపూజీ గారని కొనియాడారు. అనంతరం పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ మండల్ ఎంపీపీ కుండే వెంకటేష్, జిల్లా దిశ కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజు ముదిరాజ్, మండల్ మాజీ బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, చింటూ, పద్మశాలి సంఘం సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు



- గ్రామాల వారిగా గ్రామపంచాయతీ సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 27 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ సర్పంచుల రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మరికల్ మండల పరిధిలోని పల్లెగడ్డ గ్రామం జనరల్ మహిళ, రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. అదేవిధంగా మాధ్వరం జనరల్ స్థానం కేటాయించడం జరిగింది. తీలేరు గ్రామం ఎస్సీ, ఎలిగేండ్ల బీసీ, మరికల్ గ్రామం ఎస్సి, పూసలపాడు బిసి, చిత్తనూరు బీసీలకు కేటాయించడం జరిగింది. పెద్ద చింతకుంట ఎస్సీ మహిళ, ఏ క్లాస్ పురం జనరల్, కన్మనూరు గ్రామం బిసి మహిళ, రాకుండా బిసి మహిళ,పసుపుల గ్రామం బిసి, జిన్నారం బిసి మహిళ, వెంకటాపూర్ జనరల్ మహిళ, అప్పంపల్లి గ్రామం జనరల్ మహిళ, ఇబ్రహీంపట్నం జనరల్, బుడ్డగాన్ తండా ఎస్టీ లకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది.

## ధన్వాడ మండలంలో...

మంత్రం పల్లి గ్రామం జనరల్, పాతపల్లి జనరల్ మహిళ, కంసాన్పల్లి జనరల్, ఎం నొన్ పల్లి డిసి, దన్వాడ బిసి మహిళ, కొండ్రోన్ పల్లి బిసి, చర్లపల్లి గ్రామం బీసీ మహిళ, రామకృష్ణయ్య పల్లి ఎస్టీ, మంది పల్లి బిసి, గున్ను ముక్కుల బీసీ మహిళ, కిష్టాపూర్ ఎస్సీ మహిళా, హనువన్ పల్లి మహిళా, కొండాపూర్ ఎస్సీ, గోటూరు ఎస్సీ, బుడ్డ మర్రి తండా ఎస్టి మహిళ, చీకర్ల గడ్డ తండా ఎస్టి మహిళా, దుడుకు తాండ ఎస్టి, మడిగెల ముళ్ల తండా ఎస్టీ మహిళ, పాత తండా ఎస్టీ, తో ళ్లగుట్ట తండా ఎస్టి లకు కేటాయించడం జరిగింది.

# ముంపు ప్రాంతాలలో పర్యటించిన నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్

- గుర్రంగూడ ముంపు ప్రాంతాలలో పర్యటించిన నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ శ్రీరాములు అందెల
- నాటి బి.ఆర్.ఎస్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం వల్లే ముంపు - శ్రీరాములు అందెల



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ గ్రామంలో గల సాయి దుర్గా కాలనీ, బృందావన్ కాలనీ, పంచాయతీరాజ్ కాలనీ, శ్రీనివాసపురం కాలనీ, గడ్డం ఎన్క్లేవ్, ఆదిత్య నగర్ కాలనీలు గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా మునిగిపోయి తాగునీరు, మురుగు కాలువల నిర్వహణ లేని పరిస్థితుల్లో ఇండ్లలోకి నీరు ప్రవేశించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి ఈరోజు ఉ దయాన్నే రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఆయా కాలనీలలో పర్యటించారు స్థానిక ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ ప్రజల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించాయని...గతంలోనూ ఇప్పుడు ఏ ప్రభుత్వం ఉన్న వర్షాకాలం వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బడంగ్ పేట్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి కి ఫోన్ చేసి పరిస్థితిని వివరించిన శ్రీరాములు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా నివారణ చర్యలు తక్షణమే ప్రారంభించాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్చల భాస్కర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి మధు-సూదన్ రెడ్డి, జంగా రెడ్డి, కార్యదర్శి మంజులా రాణి, కోశాధికారి జనార్దన్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పర్యటించారు.

# ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ



జగిత్యాల కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ సంబరాలు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వారసత్వానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేకమైన పేర్లతో జరుపుకునే ఈ పండుగలో మహిళల సమిష్టి పాల్గొనడం సాంఘిక ఐక్యతకు దోహదం చేస్తుందని అన్నారు.

## కన్నులపండుగైన వేడుకలు

ఈ రోజు ఏడవ రోజు 'వేపకాయల బతుకమ్మ' కావడంతో తంగేడు, గునుగు, బంతి, రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మను మహిళలు పాటలతో, ఆటలతో ఆడుకోవడం నిజంగా కన్నులపండుగలా ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## భద్రతపై ప్రత్యేక దృష్టి

బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా చెరువులు, వాగులు, కుంటల వద్ద జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని మహిళలను ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా నిమజ్జన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మహిళా అధికారులు, సిబ్బంది సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, డిడబ్ల్యూవో నరేష్, ఇతర అధికారులు కూడా హాజరై ఉత్సాహాన్ని నింపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
28 సెప్టెంబర్2025


# ఖరీఫ్ లో నష్టపోయిన జిల్లా రైతులను తక్షణమే ఆదుకోవాలి




- ఏపి రైతు సంఘం జెండా ఆవిష్కరిస్తున్న నూతనంగా ఎన్నుకోబడిన ఏపీ రైతు సంఘం మండల కమిటీ సభ్యులు .

**నేటి సాక్షి:పాములపాడు 27 :** జిల్లావ్యాప్తంగా ఖరీఫ్ లో తుపానులు వరదలవల భారీగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బత్తుల సుదర్శనం మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన ఏ రైతు సంఘం రెండో మహాసభ కే నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఏ రాజశేఖర్ మాట్లాడుతూ తుపాను వరదల వల్ల రైతులు పూర్తిగా కుదేలై నష్టాలు ఊబిలో కూరుకు పోయారన్నారు అప్పుల భారంతో ఉన్న రైతులను ఆదుకోవాలని అదేవిధంగా రబీ సీజన్లో రైతుల కావలసిన విత్తనాలు ఎరువులు సబ్సిడీకి అందించాలని సకాలంలో రైతులకు బ్యాంకుల నుండి రుణాలను ఇప్పించాలన్నారు జిల్లావ్యాప్తంగా పసుపు మొక్కజొన్న సోయాబీన్ మిరప పత్తి ఉల్లిగడ్డ వంటి పంటలు వేసి భారీగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అంచనా వేసి రైతులను ఆదుకోవాలని అన్నారు ఇస్కాల గ్రామం దగ్గర భవనాసి వాగుపై వంతెన ఏర్పాటు చేసి ఖరీఫ్ సీజన్లో వరదల వల్ల పంటలు నష్టపోకుండా చూడాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం మండల కార్యదర్శి టి వెంకటేశ్వరరావు రైతు సంఘం సీనియర్ నాయకుడు బి రామేశ్వరరావు ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి సోమన్న పాల్గొన్నారు అనంతరం ఏపీ రైతు సంఘం మండల నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది రైతు సంఘం నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా కె నాగేశ్వర్ రెడ్డి మండల కార్యదర్శిగా టి వెంకటేశ్వరరావు మరో 15 మందిని కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు

# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు..

**సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :**నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యోద్యమంలోను పాల్గొన్నారు నిఖార్సయిన తెలంగాణ వాది. తెలంగాణ సాధనకోసం మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా ఎనలేని కృషిచేశారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య, అంగోత్ రాజు నాయక్, వర్కల యాదగిరి గౌడ్, కర్నాటి మనోహర్, పోచారం సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పోతర్ల అంబయ్య యాదవ్, మునగపాటి నవీన్, స్వర్ణగంటి ఆనందం, నిమ్మగూడెం సుధీర్ గౌడ్,మంత్రి రాజేష్, లచ్యా నాయక్, ఆదిల్ అలీ, కాడమోని ప్రభాకర్, కాకి కుమార్, దుడ్డు కృష్ణ యాదవ్, చెంద్రమౌళి, రవీనా, జొరల రమేష్, సంజయ్,కటికల మహేందర్,ఒగ్గు లింగం, వీరబాబు,సిద్దు, శ్రీశైలం, రాజు, మహేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలి

**నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య**




**నేటిసాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 27 :** పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైందని విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు ప్రజల మన్ననలు పొందుతూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట డిఎస్పి నల్లపు లింగయ్య శనివారం రోజు కృష్ణా పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించారు. ముందుగా మక్తల్ సీఐ రామ్లాల్, ఎస్సై నవీద్ లు డిఎస్పి గారికి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిఎస్పి గారు ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు తెలిపారు. పోలీస్ స్టేషన్ లోని రికార్డులు, పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు, సిబ్బంది పనితీరు మొదలైన వాటినీ పరిశీలించారు. కృష్ణ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరితో ప్రత్యేకంగా మాట్లాడిన డిఎస్పీ గారు ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించే విధంగా మరింత కృషి చేయాలని, పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు. చట్ట ప్రకారం సమయానికి కేసుల పరిష్కారం ప్రజలకు మెరుగైన సేవలందించడంలో కృషి చేయాలని సూచించారు శాంతి భద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణలో నూతన పద్ధతులు ఆలంబించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ యూనిఫామ్ నిట్ టర్నవట్ ఉండాలని, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని ఉంటే ఎస్పీ గారి దృష్టిలో ఉంచి వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ తనిఖీల్లో మక్తల్ సీఐ రామ్ లాల్, నవీద్, పోలీసు సిబంది పాల్గొన్నారు.

# గరుడ సేవకు వచ్చే భక్తులకి టిటిడి సేవలు అందాలి



- శ్రీవారి గరుడ సేవకు వచ్చే ప్రతి భక్తుడికి టిటిడి సేవలు అందాలి
- సమిష్టిగా భక్తులకు సేవలు అందించండి : టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం
- అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులు కమాండ్ కంట్రోల్‌ను సంప్రదించాలి: సివిఎస్వో
- ఉద్యోగులు, పోలీసులు, శ్రీవారి సేవకులు సమన్వయంతో సేవలు : ఎస్పీ

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యంత ప్రముఖమైన గరుడసేవకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు టిటిడి సేవలు అందించాలని టిటిడీ జేఈవో వి. వీరబ్రహ్మం కోరారు. ప్రత్యేక విధులలో భాగంగా గరుడ సేవకు వచ్చిన ఉద్యోగులు సమిష్టిగా భక్తులకు సేవలు అందించాలన్నారు. తిరుమలలోని ఆస్థాన మండపంలో శనివారం సాయంత్రం ఉద్యోగులు, శ్రీవారి సేవకులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, తిరుమల నాలుగు మాడ వీధుల్లోని గ్యాలరీల్లో భక్తుల సౌకర్యార్థం ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేశామన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు సమన్వయం చేసుకుని తిరుమలలోని గ్యాలరీలలోను, ఔట్ సైడ్ క్యూలైన్లు, వీక్యూసీ -2 క్యూలైన్లు, బయట ప్రాంతాలలో ప్రతి భక్తుడికి అన్నప్రసాదాలు, త్రాగునీరు, మజ్జిగ, బిస్కెట్లు తదితరాలు అందేలా ముందస్తుగా నిల్వ ఉంచుకుని ప్రణాళిక బద్ధంగా పంపిణీ చేయాలని సూచించారు. పరిష్కరించలేని సమస్య ఏదైనా తలెత్తితే తక్షణం ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ప్రత్యేక విధులలో భాగంగా తిరుమలలో సేవలు అందించేందుకు వచ్చిన ప్రతి ఉద్యోగి తమకు కేటాయించిన విధులను బాధ్యాతాయుతంగా నిర్వర్తించాలని కోరారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అన్నప్రసాదాలు, త్రాగునీటి కొరత, భక్తులకు అనుకోకుండా ఆరోగ్య సమస్యలు, విద్యుత్ సమస్యలు తలెత్తితే తక్షణం నివారించేందుకు సంబంధిత సదరు ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆదివారం ఉదయం నుండి గ్యాలరీలలోని భక్తులకు త్రాగునీరు, పాలు, అల్పాహారం అందించేంచుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సివిఎస్ఓ కే.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ, వాహన సేవలు పూర్తయిన వెంటనే ఎలాంటి అవాంతరాలు లేకుండా భక్తులను బయటకు పంపేందుకు ప్రణాళిక బద్ధంగా ప్రతి వీధికి ఒక అధికారిని ఇన్‌ఛార్జ్‌గా నియమించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులను తరలించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులు కమాండ్ కంట్రోల్‌ను సంప్రదించి సమస్యను తెలియజేయాలని కోరారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ, గ్యాలరీలలోనూ, నాలుగు మాడ వీధులలో హారతి పాయింట్ల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్యాలరీలలోని ప్రతి భక్తుడికి అన్నప్రసాదాలు అందేలా ఉద్యోగులు, పోలీసులు, శ్రీవారి సేవకులు సమన్వయ ంతో సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈ టి.వి.సత్యనారాయణ, ఎఫ్ఏ అండ్ సిఏఓ బాలాజీ, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి జీ.ఎ.ల్ఎన్.శాస్త్రి తదితర అధికారులు, సెక్టోరల్ అధికారులు, సీనియర్ అధికారులు, ఇన్‌ఛార్జ్ అధికారులు, డిప్యుటేషన్ ఉద్యోగులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలకు ఆహ్వానం

**దుబాయ్ లో బతుకమ్మ వేడుకలకు జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి కి ఆహ్వానం**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు ) :** జగిత్యాల (సెప్టెంబర్ 27) బతుకమ్మ సంబరాల్లో భాగంగా దుబాయిలో GTF సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలకు జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆడువాలా జ్యోతి ని శాలువాతో సత్కరించిన తెలంగాణ కాంగ్రెస్ దుబాయ్ ఇంచార్జ్ అల్ట్రీష గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ పల్లె బాలరాజు గౌడ్.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జన్మదిన వేడుకలు

**పెద్దపులి నాగారం గ్రామంలో.. కొండా లక్ష్మణ్ బాపూజీ జన్మదిన వేడుకలు**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ ఉద్యమకారుడు సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధుడు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి విద్య వేత రాజకీయ చానికుడు మాజీ మంత్రి శ్రీ ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా మహనీయునికి సంఘం తరపున నివాళులర్పించారు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య వ్యక్తులు పద్మశాలి సంఘం అధ్యక్షులు చెన్న సంజీవ నేత, ఉపాధ్యక్షులు పల్నాటి అశోక్ నేత, చెన్న సంతోష్ కుమార్ నేత, ప్రధాన కార్యదర్శి దాస శ్రీనివాస్ నేత, సంయుక్త కార్యదర్శి చెన్నా శ్రీను నేత, కోశాధికారి దాస శ్రీశైలం నేత, కార్యనిర్వాహక సభ్యులు చెన్న హరినాథ్ నేత, పల్నాటి నరేష్ నేత, దాస శ్రీహరి నేత, సిరిపురం మహేష్ నేత, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించడం జరిగింది

# చిరంజీవి పై బాలకృష్ణ వ్యాఖ్యలు సరికాదు

**అసెంబ్లీ సాక్షిగా బాలకృష్ణ, చిరంజీవికు క్షమాపణ చెప్పాలి**

**ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు విష్ణుమొలకల చంద్రమోహన్**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** ప్రముఖ సినీనటులు మెగాస్టార్ చిరంజీవి పై నటులు,ఎమ్మెల్యే బాలకృష్ణ మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లో చేసిన వ్యంగ్య పూర్వక వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని,అసెంబ్లీ సాక్షిగా చిరంజీవి కి క్షమాపణలు చెప్పాలని చిరంజీవి యువత ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు విష్ణుమొలకల చంద్రమోహన్ తన స్వగృహంలో జరిగిన అభిమానుల సమావేశంలో డిమాండ్ చేశారు. చిరంజీవి తన సినీ,రాజకీయ జీవితంలో ప్రజలు కోసం,సినీ పరిశ్రమ కోసం,తన సాయం కోరి వచ్చిన వారికోసం నేనున్నానంటూ ఒక హితుడిగా సాయం చేసే మనసున్న మంచి మనిషిపై అక్కసుతో అసెంబ్లీ సాక్షిగా వ్యంగ్యోక్తులు విసురుతూ బాలకృష్ణ గారు చూపిన హావభావాలు ఆయన అహంకార పూరిత ధోరణికి పరాకాష్టగా ప్రజలందరూ గమనిస్తున్నారనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. చిరంజీవి చారిటబుల్ ట్రస్టు ద్వారా లక్షలాది మందికి రక్తం,నేత్ర దానం లతో సేవలందిస్తున్న కోట్లాదిమంది అభిమానుల ఆరాధ్యదైవం చిరంజీవి ని ఆయన అభిమానులను తీవ్ర మనోవేదనకు గురిచేసేలా వ్యాఖ్యలు చేసిన బాలకృష్ణ గారు ఇకనైనా తన వక్రబుద్ధిని మార్చుకోవాలని హితవు పలికారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తిని కొనసాగిద్దాం

## ఘనంగా జయంతి వేడుకలు



**నేటి సాక్షి, ఎండపల్లి:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకుని శనివారం మండలంలోని రాజరాంపల్లి వివేకానంద కూడలి వద్ద బీఆర్ఎస్ పార్టీ, మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా మండల అధ్యక్షులు సింహాచలం జగన్ హాజరైనారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి, కేక్ కోసి మిఠాయి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు ఆయన సేవలు కొనియాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిదని, ప్రతి ఒక్కరు ఆయన ఆశయాల సాధన కోసం పాటు పడుతూనే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెరుగు జానీ, మారం జగన్మోహన్ రెడ్డి, దుర్గం కృష్ణ, బొంగాని సురేష్, దేవి నరేష్, సిరిమల్ల గురువయ్య, బొల్లి గురవయ్య, వెంకటేశం, భూసారపు అనిల్, గాజుల నరేష్, మంతెన సతీష్, కనికట్ల నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాజుల పండుగ



**నేటి సాక్షి,రాయికల్ :** రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలోనీ గ్రామ దేవత పోచమ్మ ఆలయంలో మహిళలు ఘనంగా గాజుల పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు,ఆడ పిల్లలు అంత కలిసి ఒకరికొకరు సాంప్రదాయ పద్ధతిలో పసుపు,కుంకుమ ధరిస్తూ,గాజులు వేసుకొని పండుగ సందడి చేశారు. అనంతరం పల్లె సంస్కృతి ప్రతిబింబించేలా ఉయ్యాల ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. అందరూ కలిసి సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ దేవత పోచమ్మ కు తమ పిల్ల పాపలు,కుటుంబ సభ్యులు,పంటలు బాగుండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

## రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిది : ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదని ఎమ్మెల్యే బిఎల్ఆర్ అన్నారు. శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా శనివారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మరియు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదని, 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా త్యజించిన త్యాగశీలి అని, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని వారి సేవలను కొనియాడారు. దశాబ్దాల తెలంగాణ కల సాకారమైన వేల ఆ స్వప్నాన్ని మాత్రం ఆయన చూడలేక పోయారని, ఉద్యమాలతోపాటు ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజాసేవ కోసం తపించారని, వారి స్ఫూర్తితో వారి ఆశయ సాధనలో ప్రతీ ఒక్కరం భాగస్వాములం కాలవని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# నాకు సేవ చేయడమే తెలుసు...రాజకీయాలు తెలియవు

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం
- లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- నన్ను ఎమ్మెల్యే గా గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తున్నామని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని రామచంద్రగూడెం ఎస్వీ గార్డెన్ లో శనివారం స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ మరియు సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్,డిఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ లతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 400 మంది లబ్ధి దారులకు, రూ. 4కోట్ల 64 లక్షలు విలువగల కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు మరియు 250 మంది లబ్దిదారులకు 90 లక్షల 50వేల రూపాయల విలువగల సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేసారు. అనంతరం మిర్యాలగూడ మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో బ్యాంక్ లింకేజి క్రింద 19 మహిళా సంఘాలకు రూ.3 కోట్ల, 64 లక్షల చెక్కు అందజేశారు. అనంతరం బిఎల్ఆర్ ఆధ్వర్యంలో బత్తుల మాధవి చేతులమీదుగా 70 మంది మహిళలకు సీమంతం నిర్వహించి పట్టు చీర, పసుపు కుంకుమ, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, మా పెద్ద కుమారుడు బత్తుల సాయి ప్రసన్న, కోడలు వెన్నెల, నా సతీమణి బత్తుల మాధవి విన్నపం మేరకు తన కుమారుడి రిషప్షన్ వేడుకను రద్దు చేసుకొని, ఆ డబ్బును రూ. 2 కోట్లు రైతుల సంక్షేమం కోసం ఇచ్చానని అన్నారు. అలాగే మా ఆడపడుచులకు అందరికీ సీమంతం చేయాలని నిర్ణయించుకున్నామని, నేను సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజల నిర్ణయంతో రాజకీయాల్లోకి వచ్చిన వాడిని అని, నాకు తెలిసిన రాజకీయం కేవలం పేదలకు, సహాయం చేయడం, సామాజిక న్యాయం చేయడం మాత్రమే అన్నారు. బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈశ్వర బంధం కార్యక్రమం గత 3 నెలల కిందట మరల ప్రారంభించి ఇప్పటి వరకు 70 వేల మందికి ఈశ్వర బంధం ద్వారా భోజనాలు పంపిణీ చేశామని, అలాగే మరో వినూత్న కార్యక్రమం శ్రీ శ్రీనివాస కల్యాణ శుభమస్తు పెళ్ళి కానుకను, విజయదశమి రోజు నుంచి పునరప్రారంభిస్తామని అన్నారు. నేను రాజకీయాలకు కొత్త కావడం మూలాన ఈ రెండు సంవత్సరాలలో 40 ఏళ్ల అనుభవం నేర్చుకున్నానని, కచ్చితంగా నా పదవికాలం పూర్తయ్యే సరికి మిర్యాలగూడ నియోజకవర్గన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని అన్నారు. సామాజిక న్యాయం కోసం, నియోజకవర్గం అభివృద్ధి కోసం కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటామని, నాయకులు ప్రజలు అందరూ మార్పుకోసం సహకరించాలి కోరారు. నాకు టికెట్ ఇచ్చి గెలియించిన కాంగ్రెస్ పార్టీకి, మా నాయకులకు, నావెంట ఉన్న ప్రజలకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో సన్నబియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి పథకాల ద్వారా ప్రతీ పేదవాడికి సంక్షేమాలు అందడంతో పాటు, స్థానిక సంస్థల్లో బీసీ లకు 42% శాతం రిజర్వేషన్ అందిస్తూ సామాజిక న్యాయాన్ని పాటిస్తుంది అని అన్నారు.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లు, సీడీపీఓ లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో రాత్రి ఘోర అగ్ని ప్రమాదం





## యువకుల ధైర్యంతో పెద్ద నష్టం తప్పింది

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలోని బెండపల్లి 18వ వార్డులో శనివారం అర్ధరాత్రి 11 గంటల సమయంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. హీరా మస్జిద్ సమీపంలోని ఒక ఇంటిలో మంటలు వ్యాపించాయి. ఆ సమయంలో ఇంటి యజమానులు వివాహ వేడుకకు నిర్మల్ వెళ్ళి ఉండటంతో ప్రాణ నష్టం తప్పింది. అయితే ఆ పేద కుటుంబం తమ మొత్తం ఆస్తిని కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది.

## సమాజ్‌వాదీ పార్టీ నేత పరామర్శ

సమాజ్‌వాదీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ప్రాణ నష్టం జరగకపోవడం అదృష్టకరం. కానీ ఆస్తి నష్టం కారణంగా కుటుంబం చాలా కష్టాల్లో పడింది. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలి. ఇంద్రమ్మ ఇల్లు పథకంలో ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే ధనవంతులు, దాతలు ముందుకు వచ్చి కుటుంబానికి మద్దతు ఇవ్వాలి' అని కోరారు.

## ˜ువకుల ధైర్యసాహసం ప్రశంసనీయం

అగ్ని ప్రమాద సమయంలో స్థానిక యువకులు చూపిన ధైర్యాన్ని ముజాహిద్ ప్రత్యేకంగా ప్రశంసించారు. అడ్వకేట్ ఫసియుద్దీన్, నసీర్, పోలీస్ కానిస్టేబుల్స్ జాహిద్, గంగాధర్, అలాగే బెండపల్లి యువకులు కలిసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

## ఎలక్ట్రిషియన్ జాగ్రత్తతో పెద్ద ప్రమాదం తప్పింది

ఇక ఎలక్ట్రిషియన్ జునైద్ చాకచక్యంగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో మంటలు మరింత వ్యాపించకుండా నిలిచిపోయాయి. దీనివల్ల పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## సామూహిక బాధ్యతకు నిదర్శనం

ఈ ఘటనలో సమాజం పట్ల పట్టుదల, బాధ్యత, ధైర్యసాహసం చూపిన ప్రతి ఒక్కరిని ముజాహిద్ ప్రత్యేకంగా గుర్తించారు. మంటలను ఆర్పడంలో సహకరించిన యువకుల కృషి స్థానికంగా చర్చనీయాంశమైంది.

# ఎకరానికి రూపాయలు 25వేలు నష్టపరిహారం చెల్లించాలి



## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.



**నేటి సాక్షి వికారాబాద్:** భారీ వర్షాల కారణంగా మర్పల్లి మండలం రావులపల్లి గ్రామంలో.. దెబ్బతిన్న పంటలు, రోడ్లు, కల్వర్టులను పరిశీలించిన వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గ్రామంలో నీట మునిగిన పత్తి, కంది తదితర పంటలను కాలినడకన తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో భారీ పంట నష్టం వాటిల్లింది. గత కొద్ది రోజులుగా జిల్లాలో కురుస్తున్న వాన జిల్లాను అతలాకుతలం చేసింది. భారీ వర్షాల ప్రభావంతో పంటలు ముంపుకు గురై, ఎందుకు పనికిరాకుండా మారి రైతులకు కన్నీళ్లు మిగిల్చాయి. భారీ వర్షాలు, వరదల వల్ల గ్రామాలలో రవాణా వ్యవస్థ దెబ్బతింది, రోడ్లు ధ్వంసమయ్యాయి. రవాణా స్తంభించిపోయి జనజీవనం అస్త వ్యస్తమైంది. రోడ్లు జలమయం కావడంతో పాటు, వాగులు పొంగిపొర్లడం వల్ల కల్వర్టులు కొట్టుకుపోయి రవాణా మార్గాలు పూర్తిగా నిలిచిపోయాయి. వర్ష తీవ్రతకు చాలా ఇల్లు శిథిలావస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి, కొన్నిచోట్ల ఇళ్లలోకి వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భూమికి 7 ఫీట్ల లోపల ఉన్న మిషన్ భగీరథ పైపులు సైతం వరద తీవ్రతకు కొట్టుకుపోయి గ్రామాల్లో మంచి నీరు లేక ప్రజలు అత్యంత దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లతో సహా కొట్టుకు పోయాయి, గ్రామాల్లోని ప్రజలు చిమ్మ చీకట్లో భయం భయంగా బతుకుతున్నారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టపోయిన ప్రతి రైతన్నకు ఎకరానికి రూపాయలు 25 వేలు పంట నష్టపరిహారం చెల్లించాలి. నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్ట పరిహారం అందించడంలో జాప్యం చేస్తే ఊరుకునేది లేదు, పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఆందోళనలు చేపడతాం. స్పీకర్ వెంటనే నియోజకవర్గంలోని ముంపు గ్రామాల్లో పర్యటించి, పరిస్థితిని సమీక్షించి, రావాణ వ్యవస్థను పునరుద్ధరించడానికి తగిన చర్యలు చేపట్టాలి. పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు అందాల్సిన పంట నష్టం జాప్యం లేకుండా అందేలా చూడాలి. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
28 సెప్టెంబర్2025


# కల్పవృక్షం, సర్వభూపాలునిపై కల్యాణ వెంకన్న విహారం

- వేద పఠనంతో ఆకట్టుకున్న వేద పాఠశాల పిల్లలు
- వాహన సేవల్లో అలరించిన భజన బృందాలు, కోలాటాలు
- నేడు తుమ్మలగుంటలో వేడుకగా గరుడోత్సవం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శనివారం ఉదయం శ్రీ రాజమన్నార్ అలంకారంలో శ్రీనివాసుడు కల్పవృక్ష వాహనంపై భక్తులకు కనువిందు కలిగించారు. అలాగే రాత్రి సర్వభూపాల వాహనంపై స్వామి వారు ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. వాహనాల ముందు భక్తజన బృందాలు, చెక్కభజనలు, కోలాటాలతో స్వామి వారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి వాహనసేవ కోలాహలంగా సాగింది. కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్షంపై కొలువుదీరిన స్వామిని దర్శించుకుంటే మంచి జరుగుతుందని పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కల్పవృక్ష వాహనంకు అడుగడుగునా హారతులు సమర్పించి స్వామిని వేడుకున్నారు.

### కల్పవృక్ష వాహన వైశిష్ట్యం

సాక్షాత్తు ఆ శ్రీమన్నారాయణుడు కల్పవృక్ష వాహనంపై కొలువుదీరి కల్పవృక్షం ఇవ్వలేని ధర్మ మోక్షాల్ని తాను అనుగ్రహిస్తానని నిరూపించారు. కల్పవృక్షం లోకాతీతమైన ఏ ఫలాన్నయినా ఇస్తుంది. ఆ ఫలాలు కోరుకునేవారి తెలివిని బట్టి లభిస్తాయి. అంతటి విశిష్ఠతను కలిగిన ఐదు కల్పవృక్షాలు ఇచ్చే ఫలాలను ఆ వాహనంపై ఆశీనులైన శ్రీవారు భక్తులకు ప్రసాదిస్తారని ప్రతీతి. శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీనివాసుడు కోరిన ఫలాలను, ముక్తిని ప్రసాదిస్తారు. కనుకనే కల్పవృక్ష వాహనోత్సవ సేవ ఇహపరఫల ఆనందదాయకంగా భక్తులు విశ్వసిస్తారు.

### వేడుకగా స్నపన తిరుమంజనం

కల్పవృక్ష వాహనసేవ ముగిసిన తరువాత ఉదయం 11.30 గంటల నుండి స్వామి, అమ్మ వార్లకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్ళతో పాటు చందనం కలిపి ఉత్సవ మూర్తులకు అభిషేకం చేశారు. అలాగే సాయంత్రం 4:30 నుండి 6:30 గంటల వరకు ఊంజలసేవను అత్యంత వైభవంగా నిర్వహించారు.

### నేడు తుమ్మలగుంటలో గరుడోత్సవం

బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రాశస్త్యమైన గరుడోత్సవం ఆదివారం రాత్రి వేడుకగా జరగనుంది. ఆలయ కమిటీ సభ్యులు అందరితో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గరుడోత్సవ నిర్వహణ, ఏర్పాట్లుపై శనివారం సమీక్షించి పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్ పర్యవేక్షణలో తిరుపతి రూరల్ పోలీసులు బందోబస్తును నిర్వహించనున్నారు. ఆలయం వద్ద జరిగే గరుడోత్సవానికి భక్తుల తాకిడిని అంచనా వేసుకుని అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. గ్రామంలోనికి వాహనాలను నిలుపుదల చేయడానికి పలు ప్రాంతాల్లో బ్యారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. గరుడోత్సవం విజయవంతం కావడానికి గ్రామస్తులు, భక్తులు అన్ని విధాలుగా సహకరించాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరారు.

# మద్యం షాపుల నిర్వహణ కోసం దరఖాస్తుల స్వికరణ

- 2025-27 లైసెన్స్ పీరియడ్ మద్యం షాపుల నిర్వహణ కోసం దరఖాస్తుల స్వికరణ
- జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, జగిత్యాల.



**(నేటి సాక్షి ) జగిత్యాల (పూరేళ్ళ బాపు ) :** జగిత్యాల జిల్లా ప్రజలకు తెలియ జేయునది ఏమనగా జగిత్యాల జిల్లా లో మొత్తం 71 మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయబడింది, కాగా ఇట్టి 71 షాపులకు గాను తేది 26.09.2025 నుండి 18.10.2025 వరకు (కార్యాలయ పని సమయములలో) దరఖాస్తులు స్వీకరించబడును. దరఖాస్తు చేయ దలచువారు 3 పాస్ పోర్ట్ సైజ్ పోటోలు, ఆదార్ కార్డ్, పాన్ కార్డ్ , సామాజిక వర్గం నకు కేటాయించబడిన షాపులకు దరఖాస్తు చేసుకొను అబ్యర్దులు వారి యొక్క కుల ధృవీకరణ పత్రం, దరఖాస్తు రుసు మునకు గాను రూపాయలు 3,00,000 ల డీ.డీ. Dist. Proh.& Excise Officer, Jagtial గారి పేరు పైన తీయవలెను) లేక రూపాయలు 3,00,000 ల చలాన్ ( నాన్ రిఫండబుల్) దరఖాస్తు తో పాటుగా మా యొక్క దరఖాస్తుల స్వీకరణ కౌంటర్, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్, జగిత్యాల ధరూర్ క్యాంప్ నందు సమర్పించగలరు. ఇట్టి మద్యం షాపులకు దరఖాస్తులను స్వీకరించుటకు చివరి తేది 18.10.2025, 05.00 గంటల వరకు మాత్రమే కావున ఇట్టి అవకాశాన్ని వినియోగించగలరు. డ్రా తేది 23.10.2023 రోజున విరూపాక్షి గార్డెన్స్, కరీంనగర్ రోడ్, జగిత్యాల నందు ఉదయం 11.00 గంటలకు మొదలగును.మరిన్ని వివరాల కొరకు ప్రొహిబిషం & ఎక్సైజ్ ఇనస్పెక్టర్ , జగిత్యాల 8712658824 ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇనస్పెక్టర్ , ధర్మపురి 8712658825 ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇనస్పెక్టర్ , మెట్ పల్లి 8712658826 ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇనస్పెక్టర్, జిల్లా టాస్క్ ఫోర్స్,జగిత్యాల 8712658823 లను సంప్రదించగలరు అనిప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి సత్యనారాయణతెలిపారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ



- ఉద్యమకారుడు కి ఘనంగా నివాళులు కార్పొరేటర్ బన్నాల

**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 28 :** తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు, బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమం తొలితరం ఉద్యమకారులు, క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన స్వతంత్ర సమరయోధులు నిబద్ధత కలిగిన రాజకీయవేత మాజీ మంత్రి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొనియాడారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, రామాంజనేయులు, అడ్వకేట్ పవన్,శ్యామ్,బంటి మొదలగు వారు పాల్గొన్నారు.

# కోరుట్ల జడ్పిటీసీ బీజేపీ అభ్యర్ధిగా ఆకుల రంజిత్ రంగంలోకి.?

- బీసీ జనరల్ రిజర్వేషన్‌తో విద్యావంతుడి ఎంట్రీ
- ఎంపీ.అరవింద్ సన్నిహితుడు
- బిజెపి యువమోర్చా నాయకుడిగా రంజిత్ గుర్తింపు

**నేటి సాక్షి -కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కోరుట్ల జడ్పిటీసీ స్థానం బీసీ జనరల్‌కు కేటాయించడంతో, బీజేపీ నుంచి ఆకుల రంజిత్ పోటీ చేయనున్నారన్న ప్రచారం ఊపందుకుంది. యువకుడిగా, ఉత్సాహవంతుడిగా..ఉన్నత విద్యావంతుడైన రంజిత్ పోటీకి దిగుతున్నారని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

### హిందూత్వ వాదిగా గుర్తింపు

రంజిత్ బీజేపీతో పదేళ్లుగా అనుబంధమై కీలకపాత్ర పోషిస్తున్నారు. హిందూత్వ వాదిగా, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌కు అత్యంత సన్నిహితుడిగా రంజిత్ బీజేపీ వర్గాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కోరుట్ల వాసులకు ఆయన బీజేపీ యువమోర్చ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బాగా తెలిసిన వ్యక్తే.

### టీఆర్ఎస్ నుంచి బీజేపీ వరకూ..

2001లో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితిలో కోరుట్ల టీఆర్ఎస్ అధ్యక్షుడిగా రంజిత్ పనిచేశారు. అప్పటి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు సన్నిహితుడిగా, అనుచరుడిగా రాజకీయ ప్రయాణం ప్రారంభించిన రంజిత్, ప్రస్తుతం బీజేపీలో క్రియాశీలకంగా కొనసాగుతున్నారు.

### యువతరానికి స్ఫూర్తిగా..

'రాజకీయ సెలబ్రిటీలు యువత రాజకీయాల్లోకి రావాలి' అన్న పిలుపుతో ప్రేరణ పొందిన రంజిత్, బీజేపీ తరపున రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారని పార్టీ వర్గాల సమాచారం. రానున్న భవిష్యత్తు యువతరానిదే అని ఆయన నమ్మకం. కోరుట్ల అభివృద్ధి కోసం తన సేవలను



అర్పించేందుకు సిద్ధమని రంజిత్ సన్నిహితులు చెబుతున్నారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు షాక్

### గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగానే జీ.ఓ.?

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ. నంబర్ 9ను హైకోర్టు తీవ్రంగా ప్రశ్నించింది. గవర్నర్ వద్ద బిల్లు ఇంకా పెండింగ్‌లో ఉండగానే, ఏ ఆధారంతో జీ.ఓ. జారీ చేశారని న్యాయమూర్తులు నిలదీశారు. 'ఇది రాజ్యాంగానికి విరుద్ధం కాదా.?' అంటూ కోర్టు ప్రశ్నించడం హాట్ టాపిక్‌గా మారింది.

**50 శాతం పరిమితి అంశం ప్రధాన చర్చ :** సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతం మించరాదు అని స్పష్టమైన నిబంధన ఉంది. అయితే తాజాగా విడుదల చేసిన జీ.ఓ.లో ఈ పరిమితి పాటించబడిందా లేదా అన్న సందేహం హైకోర్టు వ్యక్తం చేసింది. 'మీరు జారీ చేసిన ఆదేశంలో ఎక్కడా ఈ అంశంపై స్పష్టత లేదు. ఇది ఎలాంటి చట్టబద్ధత కలిగిన పత్రం.?' అని కోర్టు నేరుగా ప్రశ్నించింది.

**అడ్వకేట్ జనరల్‌పై ప్రశ్నల వర్షం :** హైకోర్టు ఈ కేసు విచారణలో అడ్వకేట్ జనరల్‌ను ప్రశ్నల వరదలో ముంచింది. 'గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు, ఒకపక్షపు నిర్ణయంతో జీ.ఓ. ఎలా విడుదల చేశారు.? 50 శాతం రిజర్వేషన్ పరిమితిని అతిక్రమించారా లేదా? ప్రభుత్వం ఏ ఆధారంతో ఇలాంటి చర్య తీసుకుంది.?'అని వరుసగా నిలదీశారు.

**ప్రభుత్వ వాదనలు - కోర్టు స్పందన :** ప్రభుత్వ తరపున అడ్వకేట్ జనరల్ స్పందిస్తూ, 'దసరా సెలవుల అనంతరం ఈ అంశంపై విపులంగా వాదనలు వినాలని కోరుతున్నాం' అన్నారు. కానీ జడ్జి స్పష్టంగా 'నోటిఫికేషన్ ప్రకారం ముందుకు వెళ్లాలి, మీ వాదనలు తర్వాత వింటాం' అని సమాధానం ఇచ్చారు. దీంతో ప్రభుత్వం ఇచ్చిన సమాధానాలు తాత్కాలిక ఉపశమనమే గానీ, అసలు సమస్యను పరిష్కరించలేకపోయాయి.

**42 శాతం రిజర్వేషన్‌పై ప్రశ్నార్థకం :** ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ జీ.ఓ. నంబర్ 9 జారీ చేసింది. దీనిని సమర్థిస్తూ 'మేము తప్పు చేయలేదు' అని వాదనలు వినిపించింది. అయితే హైకోర్టు మాత్రం, 'బిల్లు గవర్నర్ ఆమోదం పొందకపోతే, అసెంబ్లీ, కౌన్సిల్‌లో చర్చించకపోతే ఈ జీ.ఓ. చట్టబద్ధత ఎక్కడి నుంచి వస్తుంది.?' అని మళ్లీ ప్రశ్నించింది.

**రాజకీయ - న్యాయపరమైన ప్రభావం :** ఈ పరిణామాలతో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పెద్ద కుదుపుకి గురైంది. హైకోర్టు నేరుగా అడిగిన ప్రశ్నలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. '50 శాతం పరిమితిని ఎందుకు విస్మరించారు.? గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీ.ఓ. ఎలా జారీ చేశారు.? ఇది ఒకపక్షపు నిర్ణయమే కాదా.?' అనే ప్రశ్నలే ఇప్పుడు చుట్టూ వినిపిస్తున్నాయి.

**దసరా సెలవుల తర్వాత కీలక వాదనలు :** దసరా సెలవుల అనంతరం ఈ కేసు విచారణ మళ్లీ ప్రారంభం కానుంది. న్యాయపరంగా, రాజకీయంగా ఈ వాదనలు మరింత కీలకంగా మారనున్నాయి. ఇప్పటికే హైకోర్టు చేసిన వ్యాఖ్యలతో ప్రభుత్వం రక్షణాత్మక ధోరణిలోకి వెళ్ళింది. రాబోయే రోజుల్లో ఈ వ్యవహారం ఏ మలుపు తిరుగుతుందో అన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది.

# ఘనంగా కొండ లక్షణ్ బాపూజీ వర్ధంతి

### నివాళులర్పించిన ఎంపీడీఓ రామచంద్రరావు..



**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 27:** స్వతంత్ర సమరయోధుడు ,తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్షణ్ బాపూజీ వర్ధంతి వేడుక కూసుమంచి మండల కేంద్రంలోనీ మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.. ఎంపీడీఓ రామచంద్రరావు కొండ లక్షణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామచంద్రరావు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ కోసం ఆనాడు మంత్రి పదవినీ సైతం తృణపాయంగా వదిలేసిన కొండ లక్షణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఉదారు అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

# బతుకమ్మ చీరలు పంపిణీ

### టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 27 :** బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ద్వారా విజయపురి కాలనీ తన కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వం ఇస్తానని రెండు సంవత్సరాలు నుండీ బతుకమ్మ చీరలు మర్చిపోయిన మా కార్యకర్తలుమా కార్యకర్తలు మా నాయకులు మహిళలకు చీరలు పంపిణీ చేయడం మాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా పూడూరి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ ఆనందంగా జరుపుకునే వారని ప్రతి మహిళకు చీరలు అందే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఇప్పుడున్న ప్రభుత్వం మహిళల్లో వారు ఇచ్చిన వాగ్దానాలను కనీసం బతుకమ్మ చీరలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు ఈ సందర్భంగా మహిళలు పూడూరి జితేందర్ రెడ్డి కి ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు